# విజయానికి
# కొత్త వెలుగు

* !! ఆరంభం !! *

| వ.సంఖ్య | ముఖ్యమైన పదాలు | వివరములు |
|---|---|---|
| 1. | పాలసీ దారుడు | భీమా కోరుకునే వ్యక్తి. |
| 2. | ప్రతిపాదనా పత్రం | పాలసీదారుడు బీమా కొరకు అభ్యర్థిస్తూ సమర్పించే పత్రం. |
| 3. | ప్రీమియం | పాలసీని కొనుగోలు చేసేందుకు పాలసీదారుడు భీమా కంపెనీకి చెల్లించె ధర. |
| 4. | ఏజెంట్ | జీవిత భీమా ఉత్పత్తులు విక్రయించే ముఖ్యమైన మధ్యవర్తి (భీమాకంపెనీ, పాలసీదారునికి) ని ఏజెంటు అంటారు. |
| 5. | ఒప్పందం | బీమా కంపెనికి మరియు బీమా చేసిన వ్యక్తికి మధ్య చట్టబద్ధమైన ఒడంబడిక. |
| 6. | నామినేషన్ | పాలసీదారుడు తన మరణం తర్వాత బీమా మొత్తాన్ని తాను ప్రతిపాధిస్తున్న వ్యక్తి లేదా వ్యక్తులకు చెల్లించాలని బీమా కంపెనీని కోరడం. |
| 7. | రైడర్లు | కొంత అదనపు సొమ్ము చెల్లించడం వల్ల పాలసీ ప్రయోజనా లతోపాటు అదనపు ప్రయోజనాలు కల్గించేవి రైడర్లు. |
| 8. | భీమా మొత్తం | పాలసీ గడువు తీరిన తరువాత గాని, మరణానంతరం గానీ చెల్లించే మొత్తం. |
| 9. | క్లెయిం | ఒడంబడికలో బీమా కంపెనీ చేసిన వాగ్ధానాన్ని నెరవేర్చుటకు చేసే డిమాండే క్లెయిం. |
| 10. | హాని, అపాయం | లంగ్ క్యాన్సర్ అనేది హాని అయితే, ప్రొగత్రాగడం అనేది అపాయకారి. |
| 11. | మరణ విచారణాధికారి | డెత్ క్లెయింలను పరిశోధించే వ్యక్తి |
| 12. | మెడికల్ రిఫరీ | భీమా కంపెని ద్వారా నియమించబడ్డ డ్లాక్టర్స్ (కంపెనీ యొక్క ఉద్యోగి కాదు) |
| 13. | అండర్ రైటింగ్ | పాలసీదారుడి ప్రతిపాదనలను మూల్యాంఖనం చేసి అతనికి రిస్కును తిరస్కరించాలా లేదా అంగీకరించాలా, అని తెలియజేయు ప్రక్రియను అండర్‌రైటింగ్ అంటారు. |
| 14. | ఆక్చురీ (గణకుడు) | భీమాలో దాగి ఉన్న నష్ట భయాన్ని అంచనా వేసేందుకు గణిత మరియు సంఖ్యాశాస్త్ర పద్ధతులను ఉపయోగించే నిపుణుడనే గణకుడు అంటారు. అతడు ప్రీమియం, బోనస్‌ను నిర్ణయిస్తాడు. |
| 15. | అత్యంత విశ్వాసనీయత | భీమా ఒప్పందం ఏర్పడటానికి ముందు ఇరుపక్షాలకి భీమాకి సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని స్వచ్ఛందంగా బహిర్గతపర్చవలసిన బాధ్యత ఉంటుంది. దీనిని అత్యంత విశ్వాసనీయత అంటారు. |
| 16. | నష్టపరిహారం | భీమా చేసిన వ్యక్తి ఎంతమేరకైతే నష్టపోయాడో అంతమేరకే చెల్లించాలని నష్టపరిహార నియమం తెలియజేస్తుంది. సాధారణ భీమాకిది వర్తిస్తుంది. జీవిత భీమాకి వర్తించదు. |
| 17. | భీమాభిలాష | భీమా చేసే ఉద్ధేశ్యం విషయంలో భీమా చేసే వ్యక్తికి ఉండే చట్టబద్ధమైన హక్కు. చట్టం ద్వారా వారి ఇరువురి మధ్య చట్టబద్ధమైన సంబంధం ఉంటుంది. |
| 18. | అనుగ్రహ అవధి | భీమా కంపెనీలు ప్రీమియం చెల్లింపుకు అదనపు సమయం ఇస్తాయి. దీనినే అనుగ్రహ అవధి అంటారు. |

| వ.సంఖ్య | ముఖ్యమైన పదాలు | వివరములు |
|---|---|---|
| 19. | కాలం చెల్లుట | భీమా కంపెనీ ఒప్పందంలో భాగంగా పాలసీదారుడు ప్రీమియం చెల్లించాలి. ప్రీమియం చెల్లించకపోతే కాంట్రాక్టు రద్దు చేసే హక్కు భీమా కంపెనికి ఉంటుంది. దీన్నే ల్యాప్స్ అంటారు. పాలసిపై చెల్లించిన ప్రీమింయంలు రద్ధుచేయబడతాయి. |
| 20. | పునరుద్ధరణ | కాలం చెల్లిన పాలసిని తిరిగి అమలులోకి తీసుకువచ్చే ప్రక్రియే పునరుద్ధరణ. |
| 21. | ఎండార్స్‌మెంట్ | భీమా పాలసీలో చేసే మార్పులు చేర్పులు. ఉదా : నామిని, చిరునామా మార్పులు. |
| 22. | అస్సైన్‌మెంట్ | భీమా పాలసీలోని హక్కులు, ప్రయోజనాలను మరో వ్యక్తికి బదిలీ చేయటం. |
| 23. | ఉపసంహరణ | పాలసీదారుడు ఒకవేళ భవిష్యత్తు ప్రీమియంలు చెల్లించే పరిస్థితులలో లేకపోతే పాలసీ గడువు పూర్తి అయ్యే వ్యవధిలోగా దానిని ఉపసంహరించుకోవచ్చు. |
| 24. | 1961 ఆదాయపన్ను చట్టం | కొన్ని పన్ను మినహాయింపు సెక్షనులు 80సి, 80డి, 10(10డి). |
| 25. | సూక్ష్మ భీమా | అల్పాదాయ వర్గాల కోసం ఏర్పాట చేసింది. (కనీసపు ప్రీమియం వారానికి రూ.15/-లు. భీమా మొత్తం రూ.5,000/- నుండి 50,000/-) |
| 26. | అంబుడ్స్‌మెన్ | పాలసీదారుల ప్రయోజనాల పరిరక్షణ కొరకు పిర్యాదులను పరిష్కరించే సంస్థ. (పాలసీ విలువ రూ. 20,00,000/-ల వరకు) |
| 27. | భౌతిక మరియు నైతిక ప్రమాదాలు | జీవిత భీమా చేసిన వ్యక్తికి రిస్కు అనుబంధంగా ఉండే భౌతిక లక్షణాలను భౌతిక ప్రమాధాలు అంటారు. (అలవాట్లు మరియు అభిరుచులు). నైతిక ప్రమాదాలంటే భీమాచేసిన వ్యక్తి యొక్క ప్రవర్తన, ధృకృదం మరియు ఉద్ధేశాలపై ఆధారపడి ఉంటుంది. |
| 28. | పొదుపు ఉత్పత్తులు | భీమా, బ్యాంకు డిపాజిట్లు, ఫోస్టాఫీస్, షేర్, మ్యూచవల్‌ఫండ్, బంగారం, వెండుల పెట్టుబడులు. |
| 29. | ఎమ్.డబ్ల్యు.పి. యాక్ట్ | వివాహిత మహిళా సంరక్షణ చట్టం. (పాలసీదారుడు వివాహితుడు, లబ్ధిదారులు భార్య పిల్లలు) |
| 30. | భీమా సంస్థల రకాలు | 1. జీవిత భీమా 2. సాధారణ భీమా 3. పునర్‌భీమా |
| 31. | ఆరోగ్య భీమా | ఆరోగ్య భద్రత లభిస్తుంది. దీని నుండి అసుపత్రి ఖర్చులు చెల్లించవచ్చు. (డాక్టర్ల ఫీజులు, గది అద్దె, మందులు మరియు వైద్య ఖర్చులు) |
| 32. | భీమా చరిత్ర | 1818, 1870, 1912, 1928, 1938, 1950, 1972,1999. |
| 33. | మానవ జీవిత విలువ | వ్యక్తి ఆదాయాన్ని అనుసరించి మానవ జీవత విలువ లెక్కిస్తారు. (భీమా మొత్తం ఆదాయానికి 20 రెట్లు) |
| 34. | ఈ-సేల్స్ | ఇంటర్ నెట్ ద్వారా అమ్మకం జరుపుట. |
| 35. | జీవిత భీమా ఉత్పత్తులు | టర్మ్ ప్లాను, ఎండోమెంట్ ప్లాను, హెూల్ లైఫ్ ప్లాను, మనీ బ్యాక్, యులిప్, ఉమ్మడి జీవిత పధకాలు. |
| 36. | రిస్కు పూలింగ్ | ఒకే తరహా రిస్కులకు అనేక మంది వ్యక్తుల నుండి సేకరించిన ప్రీమియంను |

| వ.సంఖ్య | ముఖ్యమైన పదాలు | వివరములు |
|---|---|---|
| | | కంపెనీ పూల్ చేస్తుంది. ఉదా : జీవిత భీమా, ఆరోగ్య భీమా. |
| 37. | ఇరువర్గాల మధ్య ఏకాభిప్రాయం | భీమా ఒప్పందాన్ని ఇరువర్గాలు తప్పని సరిగా అర్థం చేసుకోవాలి. |
| 38. | చెల్లింపు విలువ | భీమా మొత్తమును ముందుగా చెల్లించిన ప్రీమియం ఆదారంగా తగ్గిస్తారు.<br>చెల్లింపు విలువ = (చెల్లించిన ప్రీమియంల సంఖ్య / మొత్తం చెల్లించాల్సిన ప్రీమియంల సంఖ్య) X భీమా మొత్తం +బోనస్స్ |
| 39. | ద్రవ్యల్బోణం | దేశంలోని వస్తు సేవల ధరలలో పెరుగుదల. అంటే ఇది జీవన వ్యయంలో పెరుగుదలను సూచిస్తుంది. |
| 40. | నిజనిర్ధారణ | ఒక వ్యక్తి ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాడో, భవిష్యత్తులో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో అనే విషయం తెలియజేసేది. |
| 41. | జీవిత చక్రం | 1. బాల్యం 2. పెళ్ళికాని యువత 3. పెళ్ళయిన యువత 4. పిల్లలున్న యువ జంట 5. పెళ్ళై పెద్దపిల్లలు ఉన్నవారు 6. ప్రీ రిటైర్‌మెంట్ 7. రిటైర్‌మెంట్ |
| 42. | వివిధ రకాల భీమా ప్రాధాన్యత | సంరక్షణ, ఆదాయ సంరక్షణ, పిల్లల చదువులు, ఆరోగ్య భీమా, పెట్టుబడి, పెన్షన్ పథకాలు. |
| 43. | చర్నింగ్ | ఏజెంట్లు తమ స్వలాభం కోసం, ఖాతాదారుల వద్ద ప్రస్తుతం ఉన్న పాలసీని సరెండర్ చేసి, ఆ నిధుల ద్వారా కొత్త పాలసీని కొనుగోలు చేయమని సిఫార్స్ చేయుట. |
| 44. | పార్టిసిపేటింగ్ పథకాలు | భీమా కంపెనీ లాభలలో పాలుపంచుకోనేలా ఉండే పథకాలు. (అంటే బోనస్ వచ్చే పాలసీలు) |
| 45. | IRDA, RBI, SEBI | నియంత్రణ, పర్యవేక్షణ సంస్థలు. |
| 46. | బోనస్ | భీమా కంపెనీలు వాటికి వచ్చిన లాభాలను పాలసీదారులకు పంచడాన్ని బోనస్ అంటారు. ఉదా: సింపుల్, కాంపౌండు, ఇంటీరియమ్, టర్మినల్ బోనస్‌లు. |
| 47. | లీన్ (ధారణ) మరియు క్లాజ్ | ఒక వ్యక్తికి ఉండే రిస్కు రాబోయే కాలంలో తగ్గుతుందని భావించినప్పుడు లీన్ విధిస్తారు. ఉదా: బరువు తక్కువ ఉండటం. షరతులతో కూడిన పాలసీలను ఇవ్వడాన్ని క్లాజ్ అంటారు. ఉదా: పైలెట్, ఎలక్షిషన్ |
| 48. | పెద్ద సంఖ్యల నియమం | సాంవత్సరిక క్లెయింల మొత్తం ఖర్చులను తెలుసుకునేందుకు భీమా కంపెనీలు పెద్ద సంఖ్యల నియమం అనుసరిస్తుంది. |
| 49. | కాల వ్యవది పథకం | ఈ పథకాలు డెత్ కవర్ మాత్రమే అందిస్తాయి. (కాల వ్యవధి పూర్తి అయ్యేలోగా భీమా చేసిన వ్యక్తి మరణిస్తే డెత్ కవర్‌ని మాత్రమే అందిస్తాయి). |
| 50. | రిటర్న్ ఆఫ్ ప్రీమియం | భీమా చేసిన వ్యక్తి భీమా కాల వ్యవధిలోగా మరణిస్తే భీమ మొత్తాన్ని నామిని |

| వ.సంఖ్య | ముఖ్యమైన పదాలు | వివరములు |
|---|---|---|
| | | / లబ్ధిదారులకు చెల్లిస్తుంది. ఒక వేళ భీమా చేసిన వ్యక్తి పాలసీ కాల వ్యవధి పూర్తియ్యే వరకు జీవించి ఉంటే, కట్టిన మొత్తం ప్రీమియంలను చెల్లిస్తుంది. |
| 51. | ఎండోమెంట్ భీమా పథకం | భీమా చేసిన వ్యక్తి కాల వ్యవధిలోగా మరణిస్తే డెత్ కవరును అందిస్తుంది. లేదా జీవించి ఉంటే మెచ్యురిటీ బెనిఫిట్‌ను అందిస్తుంది. |
| 52. | పూర్తి జీవిత కాలపు భీమా పథకాలు | నిర్ణీత కాల వ్యవధి లేని టర్మ్ భీమా పథకాన్ని పూర్తి జీవిత కాలపు భీమా పథకం అంటారు. ఈ పథకాలలో బోనస్‌లను ప్రకటిస్తుంది. భీమా చేసిన వ్యక్తికి పూర్తి జీవితాంతంలో భీమా సౌలభ్యం లభిస్తుంది. |
| 53. | వేతన పొదుపు పథకాలు | ఉద్యోగ వర్గాల అవసరాలు తీర్చేందుకు ఉద్ధేశించినవి. ఉదా: ఎస్.ఎస్.ఎస్ |
| 54. | మార్పిడి భీమా పథకాలు | భీమా పథకాన్ని ఒక రకం నుంచి మరో రకానికి మార్పుచేసుకోవడాన్ని ఉదా : టెర్మ్ భీమా పథకం. |
| 55. | యాన్యుటీలు | నిర్ణీత గడువు వరకూ ఒ వ్యక్తి భీమా కంపెనీకి చెల్లించే వాయిదా ప్రీమియంలు లేదా ఒకేసారి భారీగా చెల్లించే కొనుగోలు మొత్తానికి బదులుగా ఆ కంపెనీ ఆ వ్యక్తికి క్రమం తప్పకుండా చెల్లించే మొత్తాలను యాన్యుటీ అంటారు. |
| 56. | మానీ బ్యాక్ పాలసీలు | మనీ బ్యాక్ పాలసీలో పాలసిదారుడికి పాలసీ కాలంలో పాక్షిక సర్వేవల్ బెనిఫిట్స్‌ను మధ్యమధ్యలో చెల్లిస్తారు. ఒకవేళ పాలసీదారుడు పాలసీ గడువలోగా మరణిస్తే బోనస్‌తోపాటు ఎటువంటి మినహాయింపులు లేకుండా పూర్తి భీమా సొమ్మును పొందుతారు. |
| 57. | రుణసౌలభ్యంలేని పథకాలు | టర్మ్ ప్లాన్, యూలిప్, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలు |
| 58. | ఎర్లీ క్లైమ్ | పాలసీ రిస్క్ ప్రారంభం అయిన మూడు సంవత్సరాల లోపు లేదా పాలసీని పునరుద్ధరించిన మూడు సం॥ల లోపు క్లైమ్ జరిగితే ఎర్లీ క్లైమ్‌గా పరిగణిస్తారు. |
| 59. | నిరంతరత | పాలసీ ల్యాప్స్ లేదా సరెండర్ కాకుండా విజయవంతంగా భీమా కంపెనీలు, తిరిగి పొందే వ్యాపార మొత్తాన్ని నిరంతరత అంటారు. |
| 60. | స్విచ్చింగ్ | యూలిప్ పథకాలలో ఖాతాదారుడు ప్రస్తుతం తన ఖాతాలో ఉన్న నిధిని ఒక ఫండ్ నుండి మరొక పండ్‌కు మార్పిడి చేయడం. |